# సీఐఎఫ్టీతో గీతం ఎంఓయూ



సాగర్ నగర్, సెప్టెంబర్ 6(ప్రభ న్యూస్ )

మత్స్యరంగంపై సంయుక్త పరిశోధనలను చేపట్టడానికి వీలుగా భారతీయ వ్యవసాయ పరిశోధన మండలికి చెందిన సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (సిఐఎఫ్టి) తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ సమక్షంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ మరియు సిఐఎఫ్టి (కొచ్చిన్) డైరక్టర్ డాక్టర్ జార్జి నినన్తో అవగాహన ఒప్పందాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా సిఐఎఫ్టి డైరక్టర్ డాక్టర్ జార్జి నినన్ మాట్లాడుతూ దేశంలోని మత్స రంగంలో పరిశ్రమలకు, మత్స్యకారులకు, పరిశోధకులకు, యువతకు ఉపయోగపడేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా మానవ వనరులను తీర్చిదిద్దడంతో పాటు పరిశోధనలకు గీతం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దాదాపు 100 కోట్లతో పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేశామని వెల్లడిరచారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ సంస్థలు, పరిశ్రమలతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గీతం అధ్యాపకులు పరిశ్రమలకు కన్సల్టెన్సి సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ మాట్లాడుతూ సముద్ర సంబంధ పరిశోధనల పట్ల తాము ఆసక్తితో ఉన్నామని దీనికి సంబంధించి ఇప్పటికే ఎన్ఐఓ వంటి సంస్థలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. సిఐఎఫ్టి సహకారంతో మత్స రంగంపై సంయుక్త ప్రాజెక్టులను నిర్వహిస్తామన్నారు. సిఐఎఫ్టి విశాఖ శాఖ అధిపతి డాక్టర్ శ్రీధర్ మట్లాడుతూ మత్స్యసంబంధ పరిశోధనలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో గీతం జీవశాస్త్రవిభాగాల అధిపతి ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ అనిత, డాక్టర్ కిరణ్మయి, డాక్టర సన్ముఖానంద తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే తెలియజేయండి



విశాఖపట్నం, సెప్టెంబర్ 6(ప్రభన్యూస్): విశాఖపట్నం జిల్లా మరియు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం భూగర్భ మురుగునీటి కాలువలలో మేన్యువల్ స్కావెంజర్స్ , ఇన్-శానిటేషన్ స్కావెంజర్స్ విధులను గుర్తించుటకు సర్వే చేయబడుతుందని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ఒక ప్రక్రటన ద్వారా శుక్రవారం తెలిపారు . ఈ విషయమై నగరంలో ఎన్.జి.ఓ.లు కానీ,ఇతర వ్యక్తులు కానీ ఈ విధంగా భూగర్భ మురుగునీటి కాలువలలో మాన్యువల్ గా పనిచేయుచున్న స్కావెంజర్స్ ను గుర్తించినట్లయితే వెంటనే జీవీఎంసీ టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 ఫోన్ చేసి తెలియపరచినట్లయితే, అటువంటి వారికి ప్రభుత్వం వారు ప్రకటించిన సంక్షేమ పధకములు, ప్రభుత్వంచే అందజేయబడునని, జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ విశాఖ నగర ప్రజలకు ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.


## स्वस्थ वयस्क मानव पुरुष और महिला स्वयंसेवकों को जैव-समानता अध्ययन के लिए आवश्यक

एक्टिमस बायोसाइंसेज प्राइवेट लिमिटेड, विशाखापट्टनम में किए गए जैव-समानता अध्ययन के लिए स्वस्थ वयस्क मानव पुरुष और महिला स्वयंसेवकों की आवश्यकता है। स्वयंसेवकों को तेलुगु या अंग्रेजी या हिंदी भाषा पढ़ने, लिखने, बोलने और समझने में सक्षम होना चाहिए और पुरुषों के लिए न्यूनतम 50 किलोग्राम शरीर के वजन और महिलाओं के लिए न्यूनतम 45 किलोग्राम शरीर के वजन के साथ 18-45 वर्ष की आयु के बीच होना चाहिए। आयु प्रमाण पत्र और फोटो आईडी (यानी, एसएससी अंक सूची / राशन कार्ड / मतदाता पहचान पत्र / ड्राइविंग लाइसेंस / पैन कार्ड / पासपोर्ट / आधार कार्ड आदि) आवश्यक है

इच्छुक व्यक्ति (स्वस्थ स्वयंसेवक) अधिक जानकारी के लिए हमारे कार्यालय से संपर्क कर सकते हैं:

**नोट: केवल वे स्वयंसेवक, जो स्वस्थ पाए जाते हैं, अध्ययन प्रक्रिया को समझते हैं, इससे जुड़े जोखिमों और लाभों को समझते हैं और स्वेच्छा से लिखित इच्छा/सहमति प्रदान करते हैं, अध्ययन में भागीदारी के लिए माना जाएगा।**

संपर्क नंबर: **+91- 9885180888, 9701815559, 9959612888, 0891-2524659, 2524759, 2528959**

**एक्टिमस बायोसाइंसेज प्राइवेट लिमिटेड**

3रा, 4था आर 5वीं मंजिल, वरुणटावर्स, सिरीपुरम, विशाखापटनम -530003

फ़ोननंबर 98851 80888, 97018 15559


# ముంపు ప్రాంతాల్లో నిర్విరామ సేవలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 6(ప్రభన్యూస్)

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో గత మూడు రోజుల నుండి నిర్విరామంగా పారిశుధ్య పనులను నిర్వహించడం జరుగుచున్నదని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉత్తర్వులు మేరకు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ లో గల 20 నుండి 64 వార్డుల నందు వరద ముంపు ప్రాంతాల్లో గత మూడు రోజుల నుండి ప్రజలకు సహాయక చర్యలులో భాగంగా వారికి ఆహారం, మంచినీరు అందిస్తూ, మధురానగర్, అజిత్ సింగ్ నగర్, వాంబే కాలనీ, కండ్రిక తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణను నిర్విరామంగా పర్యవేక్షిస్తూ నిర్వహించడం జరుగుచున్నదని, జీవీఎంసీ నుండి తీసుకువెళ్లిన ఎన్ఫోర్స్మెంట్ వెహికల్స్, అందుబాటులోనున్న ట్రాక్టర్ల ద్వారా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేయడం జరుగుచున్నదని, జెసిబిలతో, పారిశుధ్య కార్మికులతో పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుచున్నదని కమిషనర్ తెలిపారు. ఈ సహాయక చర్యలు మరో మూడు నాలుగు రోజులు పాటు కొనసాగుతాయని కమిషనర్ తెలిపారు.

# పర్యావరణ హిత వినాయక చవితికి ప్రాధాన్యత

**సాగర్ నగర్, సెప్టెంబర్ 6(ప్రభ న్యూస్ )**

మానవ కార్యకలాపాల కారణంగా దెబ్బతింటున్న ప్రకృతిని పరిరక్షించుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని ముఖ్యంగా భారతదేశంలో అత్యధిక శాతం ప్రజలు ఆనందంగా జరిపే వినాయక చవితి వేడుకలను ప్రమాదకర రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగించకుండా జరపాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్రావు పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ పర్యావరణ శాస్త్రవిభాగం మరియు గీతం స్కూల్ ఆఫ్ బిజినస్లలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మట్టితో తయారయిన వినాయక ప్రతిమలను ఆయన పంపిణీచేశారు.


**CHANGE OF NAME**

I, **JEFFRIES FABIAN JULIUS** (New Name) S/o. Jeffries Philip, Previously Called **JEFFRIES JULIAN FABIAN** (Old Name) R/o.39-33-96/2/2, MIG-338, Vuda Colony, RTA Office, Madhavadhara, Visakhapatnam-530018, Andhra Pradesh. Now Changed my name from **JEFFRIES JULIAN FABIAN** (Old Name) to **JEFFRIES FABIAN JULIUS** (New Name) Hence forth I Will be called as **JEFFRIES FABIAN JULIUS** (New Name) for all purposes.


# మట్టి విగ్రహాలు పంపిణీ



ఆరిలోవ,సెప్టెంబర్6(ప్రభన్యూస్):

జీవీఎంసీ 10వ వార్డు టిడిపి కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉచితంగా 800 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై ఆయన చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ మద్దెల రాజశేఖర్, అధ్యక్షులు గాడుఅప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మద్దెల రాజేష్, జనసేన వార్డు అధ్యక్షులు రాజా, బిజెపి అధ్యక్షులు రమణ తదితరులు పాల్గున్నారు.

# మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా జాన్ వెస్లీ



ఎంవీపీ కాలనీ,సెప్టెంబర్ 6 (ప్రభన్యూస్):

రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షుడుగా జాన్ వెస్లీని నియమిస్తూ వైకాపా కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తనకు ఈ బాధ్యతను అప్పగించినందుకు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


## ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్

సిఐఎన్: ఎల్05001ఎపి1968పిఎల్సి094913

నమోదిత కార్యాలయం : ఓపెల్స్ ది ఐకానిక్, డి నెం: 9-29-7/2, ఫ్లాట్ నెం. 102, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం,ఆంధ్రప్రదేశ్ - 530003, ఇండియా. ఫోన్: నెం.: 0891-2564450

ఇ-మెయిల్: ssflimited@yahoo.co.in వెబ్సైట్: www.ssflimited.com

### బహిరంగ ప్రకటన
### వాటాదారులు గమనించుట కొరకు

ఎంసిఎ సర్క్యులర్లు నెం.14/2020 తేది ఏప్రిల్ 8, 2020, సర్క్యులర్ నెం.17/2020 తేది ఏప్రిల్ 13, 2020 మరియు దీనికి సంబంధించి తదుపరి జారీ చేయబడిన ఇటీవలి ఎంసిఎ సర్క్యులర్ నెం.09/2023 తేది సెప్టెంబర్ 25, 2023 మరియు సెబీ సర్క్యులర్ **సెబీ/హెచ్ఓ/సిఎఫ్డి/సిఎఫ్డి-పిఓడి-2/పి/సిఐఆర్/2023/167 తేది: 07.10.2023** ప్రకారం **కార్పొరేట్ వ్యవహార మంత్రిత్వశాఖ (ఎంసిఎ) మరియు సెబీ వారు** కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి దృష్ట్యా సెప్టెంబర్ 30, 2024 వరకు వార్షిక సర్వసభ్య సమావేశాలు (ఎజిఎంలు) నిర్వహించుట కొరకు క్యాలెండర్ సంవత్సరం 2024లో వాటాదారులకు నోటీసులు మరియు వార్షిక నివేదికల యొక్క భౌతిక ప్రతులు జారీ చేయుట నుండి మినహాయింపును మంజూరు చేయడం జరిగింది మరియు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా వార్షిక సర్వసభ్య సమావేశాలు (ఎజిఎం) నిర్వహించుటకు కూడా అనుమతించినది. కంపెనీల చట్టం 2013 సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 ఎంసిఎ మరియు సెబీ సర్క్యులర్ల యొక్క నిబంధనలు అనుసరించి కంపెనీ యొక్క 56వ ఎజిఎం విసి / ఓఎవిఎం ద్వారా నిర్వహించబడును.

పైన పేర్కొన్న సర్క్యులర్లను అనుసరించి ఎజిఎం నోటీసు మరియు / లేదా ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక నివేదికల యొక్క ఎలక్ట్రానిక్ ప్రతులు **కంపెనీ / డిపాజిటరీ పార్టిసిపెంట్ (ల) తో నమోదు కాబడిన ఇ-మెయిల్ చిరునామాలు కలిగిన వాటాదారులకు మాత్రమే పంపబడును. నోటీసు / వార్షిక నివేదిక 2023-24 యొక్క భౌతిక ప్రతులను** ఎజిఎం కు ముందు లేదా ఆ తరువాతగాని సభ్యులకు పంపబడవని దయచేసి గమనించగలరు.

భౌతిక రూపంలో వాటాలు కలిగిన వాటాదారులు కంపెనీ యొక్క ఆర్టిఎ అనగా మెస్సర్స్ బిటిఎస్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఫోన్: 044-4772 5830), ఇ-మెయిల్ ఐడి: **btschennai@gmail.com** తో వారి **ఇ-మెయిల్ చిరునామా, మొబైల్ మరియు బ్యాంకు మాండేట్** (వారి పేరు మరియు ఫోలియో నెం. పేర్కొనుట ద్వారా) జతపరచవలసినదిగా అభ్యర్థించడమైనది. **డీ మెటీరియలైజ్డ్ రూపంలో** వాటాలు కలిగిన వాటాదారులు ఇ-మెయిల్ చిరునామా, బ్యాంకు మాండేట్స్ మరియు మొబైల్ అప్డేట్ చేయుట కొరకు వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ సంప్రదించవలసి నదిగా కోరడమైనది. **భౌతిక రూపంలో** వాటాలు కలిగిన వాటాదారులు భౌతిక రూపంలో వాటాల యొక్క బదలాయింపుగా డిమాట్ రూపంలో వారి హోల్డింగ్స్ మార్చుటకు అభ్యర్థన సెబీ వారిచే నిషేధించబడినది.

కంపెనీ యొక్క 56వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క నోటీసు మెట్రో పాలిటన్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎంఎస్ఇ) యొక్క వెబ్సైట్ **https://www.msei.in/** మరియు కంపెనీ యొక్క వెబ్సైట్ **www.ssflimited. com** పై కూడా అందుబాటులో కలవు.

**ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్ కొరకు**

తేది : 06-09-2024 సం/- వి.పద్మనాభం

ప్రదేశం : విశాఖపట్నం మేనేజింగ్ డైరెక్టర్



## ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్

సిఐఎన్: ఎల్05001ఎపి1968పిఎల్సి094913

నమోదిత కార్యాలయం : ఓపెల్స్ ది ఐకానిక్, డి నెం: 9-29-7/2, ఫ్లాట్ నెం.102, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003 ఇండియా. ఫోన్ : 0891-2564450,ఇ-మెయిల్: ssflimited@yahoo.co.in వెబ్సైట్: www.ssflimited.com

### 56వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క ప్రకటన

సర్క్యులర్ నెం.14/2020, తేది: ఏప్రిల్ 8, 2020, సర్క్యులర్ నెం.17/2020, తేది: ఏప్రిల్ 13, 2020, మరియు దీనికి సంబంధించి జారీ చేయబడిన తదుపరి ఇటీవలి సర్క్యులర్లు ఎంసిఎ సర్క్యులర్ నెం.09/2023 తేది సెప్టెంబర్ 25, 2023 మరియు సెబీ సర్క్యులర్ ఎస్ఇబిఐ/హెచ్ఓ/సిఎఫ్డి/సిఎఫ్డి-పిఓడి-2/పి/సిఐఆర్/2023/167 తేది: 07-10-2023 ప్రకారం **కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ** (ఎంసిఎ) మరియు సెబీ వారిచే జారీ చేయబడిన సర్క్యులర్లతో చదువుకొనే అందులో చేయబడిన నియమావళి మరియు కంపెనీల చట్టం 2013 యొక్క వర్తించే నిబంధనలు అనుసరించి వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)/ఇతర ఆడియో విజువల్ పద్ధతులు (ఓఎవిఎం) విసి/ఓఎవిఎం ద్వారా **30వ రోజు సెప్టెంబరు, 2024న సా.04.30 గం.లకు** కంపెనీ యొక్క 56వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పై సర్క్యులర్లను అనుసరించి వార్షిక నివేదిక 2023-24 **లింక్తో** పాటు ఎజిఎం నోటీసు కంపెనీ /ఆర్టిఎ / డిపాజిటరీలతో ఇ-మెయిల్ ఐడిలు నమోదు కాబడిన సభ్యులందరి కీ ఇ-మెయిల్ ద్వారా 06 సెప్టెంబర్, 2024న పంపబడినవి. వార్షిక నివేదికతోపాటు నోటీసు కంపెనీ యొక్క వెబ్సైట్ అనగా http://www.ssflimited.com/investor-relations/annual-reports/ మరియు కంపెనీ ఈక్విటీ వాటాలు లిస్ట్ అవుతున్న మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్సైట్ అనగా https://www.msei.in/ పై కూడా అందుబాటులో కలవు.

కంపెనీలు (యాజమాన్యం మరియు పరిపాలన) రూల్స్ 2014 తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 108 యొక్క నిబంధనలు మరియు సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 44 అనుసరించి సిడిఎస్ఎల్ ద్వారా 56వ ఎజిఎం నోటీసులో తెలిపిన విధంగా వ్యాపార అంశాలు నిర్వర్తించుట కొరకు ఎలక్ట్రానిక్ విధానంలో వారి ఓటు వేయుటకు తన సభ్యులకు ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కంపెనీ కల్పించినది.

వార్షిక నివేదికతోపాటు నోటీసు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్ (ఆర్టిఎ) వారితో అందుబాటులోగల ఇ-మెయిల్ చిరునామాలు కలిగిన వాటాదారులందరికీ ఎలక్ట్రానిక్ విధానంలో పంపబడినవి.

చట్టమునసరించి వివరాలు దిగువ ఇవ్వబడినవి:

ఎ) రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం **27.09.2024న ఉ.9.00 గం.లకు మరియు 29.09.2024న సా.5.00 గం.లకు** ముగుస్తుంది. రిమోట్ ఇ-ఓటింగ్ సదరు తేదీ మరియు సమయం తరువాత అనుమతించబడదు.

బి) **కటాఫ్ తేదీ అనగా 23.09.2024** నాటికి సభ్యుల రిజిష్టర్ / లబ్ధిదారు యజమానుల పేర్లుగల ఏ వ్యక్తి అయినా రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సదుపాయాన్ని అదే విధంగా ఎజిఎం వద్ద ఓటింగ్ హక్కును వినియోగించుకొనగలరు.

సి) ఎజిఎం నోటీసు పంపిన తరువాత అయితే కటాఫ్ తేదీన లేదా అంతకన్నా ముందు కంపెనీ సభ్యులైన ఏ వ్యక్తి అయినా అతని / ఆమె ఫోలియో నెం. / డిపి ఐడి మరియు క్లయింట్ ఐడి పేర్కొంటూ btschennai@gmail.com వద్ద అభ్యర్థన పంపుట ద్వారా లాగిన్ యోగ్యతలను పొందగలరు. ఇ-ఓటింగ్కు సంబంధించి ఏవేని విచారణలు లేదా సమస్యల విషయంలో తరచుగా అడుగు ప్రశ్నలు ("ఎఫ్ఎక్యూలు") మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.com వద్ద అందుబాటులోగల ఇ-ఓటింగ్ మాన్యువల్ మీరు పరిశీలించగలరు లేదా helpdesk.evoting@cdslindia.com నకు ఇ-మెయిల్ పంపగలరు.

డి) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు వేయుట లేదా ఎజిఎం జరుగు సమయంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు వేయుటకు ప్రక్రియ కొరకు ఎజిఎం నోటీసు పరిశీలించవలసిందిగా సభ్యులను కోరడమైనది.

ఇ) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు హక్కును అతను / ఆమె వినియోగించుకున్న తరువాత కూడా విసి ద్వారా ఎజిఎం లో సభ్యులు పాల్గొనవచ్చును. అయితే ఎజిఎం వద్ద మరొకసారి ఓటు వేయుటకు అనుమతించబడరు.

ఎఫ్) ఎజిఎం జరుగు సమయంలో వారి అభిప్రాయాలు వ్యక్తపరచదలచిన లేదా ప్రశ్నించదలచిన సభ్యులు వారి పేరు, డిపి ఐడి మరియు క్లయింట్ ఐడి / ఫోలియో నెం., పాన్, మొబైల్ నెం. మరియు వాటాలను (ssflimited@yahoo.co.in) వద్ద పేర్కొంటూ వారి నమోదిత ఇ-మెయిల్ చిరునామాల నుండి **సమావేశానికి కనీసం 72 గంటల ముందు** వారి అభ్యర్థన పంపుట ద్వారా ఉపన్యాసకులుగా తమంతటతాము నమోదు కాబడవలెను. ఉపన్యాసకులుగా తమంతటతాము నమోదు కాబడిన వారు మాత్రమే ఎజిఎం జరుగు సమయంలో వారి అభిప్రాయాలు వ్యక్తపరచుట / ప్రశ్నించుటకు అనుమతించబడతారు. ఎజిఎం కొరకు అందుబాటులోగల సమయంపై ఆధారపడి ఉపన్యాసకుల యొక్క సంఖ్యను పరిమితం చేయు హక్కు కంపెనీ కలిగి ఉన్నది.

**బోర్డు ఉత్తర్వు మేరకు**

తేది : 06-09-2024 సం/- వి.పద్మనాభం

ప్రదేశం : విశాఖపట్నం మేనేజింగ్ డైరెక్టర్